
సబ్బును ఎంచుకోండి
జీవితంలో ముందుకు వెళ్ళండి



మీ అనుభవముతో దీనిని మీరు తెలుసుకుంటారు.  ఒక ఉపాధ్యాయుడు ఒక గ్రామములో ఏదేని మార్పు తేవాలనుకుంటే, అతడు లేదా ఆమె తప్పకుండా చేయగలరు. ఒక గ్రామములో ఉపాధ్యాయునికి అత్యంత గౌరవ, మర్యాదలను ఇసారు మరియు వారి మాట అందరికీ వేదవాక్కు, దానిని పిల్లలు మరియు వారి తల్లులు జవదాటరు. దీనిని మా కళ్ళతో మేము చూసాము.  కొన్ని నెలలక్రితం ఇదే సందేశాన్ని మీలాంటి గ్రామానికి తీసుకెళ్ళాలని అనుకున్నాము. అపుడు, మేము అనుమతికొరకు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని కలిసాము.





సాధారణంగా, ఏ గ్రామములో నైనా మేము చేయు పనికి ఉపాధ్యాయులు మద్దతు ఇస్తారు. కానీ, ఈ గ్రామంలోని ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆమె ఈ ప్రణాళిక ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులందరికీ చెప్పింది. ఆమె పిల్లలకు, చేతులను క్రమం తప్పకుండా, సోప్ తో ఎందుకు శుభ్రంగా కడుక్కోవాలనే విషయం చెప్పింది.





ప్రతీరోజూ ఉపాధ్యాయులు ఈ విషయాన్ని చెప్పడం వలన, పిల్లలందరూ వారి చేతులను సోప్ తో శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకున్నారు. ఈ పిల్లలు ఇలా చేయడాన్ని గమనించిన వారి తల్లులు కూడా వారి చేతులను సోప్ తో శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకున్నారు.





ప్రధాన ఉపాధ్యాయురాలు, సాయంత్రం, మా సమావేశమునకు హాజరయి, ప్రజలతో నేరుగా మాట్లాడారు.  భోజనం చేసిన తరువాత మరియు బహిర్భూమికి వెళ్ళినతరువాత చేతులు శుభ్రంగా సోపుతో కడుక్కోవాలని, ఆమె చెప్పిన మాటలు విని, ప్రజలు తాము తప్పనిసరిగా మారాలని అనుకున్నారు.





ప్రతీ గ్రామంలో, కొద్దిమంది మాత్రమే తమ అలవాట్లను మార్చుకున్నారు, కానీ ఈ గ్రామంలో ౭౦% కంటే ఎక్కువ మంది మారి, తమ చేతులను సోప్ తో క్రమం తప్పకుండా శుభ్రం చేసుకుంటున్నారు. ఈరోజు మేము ఈ గ్రామాన్ని 'సూపర్ గ్రామము' అని, ఈ సర్పంచ్ ను 'సూపర్ ప్రధాన ఉపాధ్యాయురాలు' అని పిలుస్తున్నాము. ప్రతీ సర్పంచ్ తమ గ్రామానికి మంచి చేయాలనుకుంటే, కొంతమంది ఎక్కువ మంచి చేయాలనుకుంటారు. అలాగే, మేము మావంతు కృషి చేస్తున్నాము. మీ మద్దతు లేకుండా ఈ ప్రచారం సఫలీకృతం కాదని మాకు తెలుసు. ఈ ప్రచారంలో భాగమయిన ఇంటింటికీ తిరిగడంలో మీ మద్దతును అందిస్తారని మరియు సాయంత్ర సమావేశానికి హాజరయి, మిగిలిన వారితో మాట్లాడాలని కోరుతున్నాము.













మేము మీ గ్రామంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. దీనికి మీ సహకారం కావాలి.

సర్పంచ్ : మీరు మాకు గ్రామంలో స్త్రీలు మరియు పురుషులలో ముఖ్యమైన వారిని పరిచయం చేయగలరా ?
మీరు మొదటి రోజు మరియు రెండవ రోజు సాయంత్రాలు జరిగే కార్యక్రమంలో పాల్గొనగలరా ?

పురుషులు : దయచేసి మీ భార్యకు సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనమని చెప్పగలరా ? మేము మాట్లాడేందుకు ఇతర పురుషులను మాకు పరిచయం చేయగలరా ?









